## తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శిగా కట్ల శ్రీనివాస్



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 16/ అక్షరం న్యూస్ -:
తెలంగాణ ముదిరాజ్ మహాసభ పట్టణ ప్రధాన కార్యదర్శిగా మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాకు చెందిన కట్ల శ్రీనివాస్ ను నియమిస్తూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య ముదిరాజ్ నియామక పత్రాన్ని కట్ల శ్రీనివాస్ కు అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ మీపై నమ్మకంతో పట్టణ ప్రజలు ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిందని క్రమశిక్షణతో సమయాన్ని వెచ్చిస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్నికైన కట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆశయాలకు మేరకు పనిచేస్తూ సంఘాన్ని ప్రగతి పదవుల్లోకి తీసుకెళ్లేలా కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు సంఘంలో నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమరయ్యకు మిగతా జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలన్నారు.

## విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కౌశిక్ రెడ్డి ధ్వజం

- సింగరేణిని సంక్షోభంలోకి నెడుతున్నారు.. విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేయాలి



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 16/అక్షరం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో 24 గంటల విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. హుజురాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగం ప్రస్తుత పరిస్థితిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, రైతులకు నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, డీసీబీ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, పీఏసీఎస్ చైర్మన్ సంపత్ రావు, మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్ రావు, మున్సిపల్ చైర్మన్ దిలీప్, వైస్ చైర్మన్ జావీద్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

- కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రదానం.



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ అక్టోబర్ 16/అక్షరం న్యూస్:-
యువత క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి అన్నారు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో నార్కోటిక్స్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, సీఐ, ఎస్ఐలతో పాటు కొత్తకొండ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధమల్ల వెంకటేష్, ఊస కోయిల ప్రకాష్, పిడిశెట్టి కనకయ్య, మంగ రామచంద్రం, గోపగోని తిరుపతి, పూదరి రవీందర్, చింతరాజు, యాటపోలు శ్రీనివాస్, ఉపసర్పంచ్, ఫోరం అధ్యక్షుడు తాళ్లపెల్లి అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ విధానంలో పారదర్శకంగా కల్లూరు 2బి బార్ కేటాయింపు...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఒక బార్ కేటాయింపు కోసం మొత్తం 325 దరఖాస్తులు..
- వీడియో రికార్డింగ్ మధ్య పారదర్శకంగా డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహణ..
- లాటరీలో చుంచుపల్లికి చెందిన చావా తరుణ్‌కు బార్ కేటాయింపు..
- కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా బార్ కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒక 2బి బార్ కేటాయింపు ప్రక్రియను లాటరీ విధానంలో పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బార్ కేటాయింపు కోసం డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒక 2బి బార్ కేటాయింపు కోసం మొత్తం 325 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. లాటరీ ప్రక్రియలో భాగంగా ప్రతి దరఖాస్తుదారుకు కేటాయించిన టోకెన్ నంబర్‌ను నాణెంపై ప్రదర్శించి, ఆ నాణేలను ఒక స్టీల్ బాక్స్ లో ఉంచారు. అనంతరం బాక్స్ లో నుంచి ఒక నాణేన్ని తీసి విజేతను ఎంపిక చేశారు. లాటరీ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించామని ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రతి దశను వీడియో రికార్డింగ్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తుదారులకు సమాన అవకాశాలు కల్పించే విధంగా నిబంధనల ప్రకారం డ్రా నిర్వహించామని, ఈ లాటరీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లికి చెందిన చావా తరుణ్ (తండ్రి: శ్రీనివాస్ రావు)కు డ్రా వచ్చిందని ఈ విధంగా లాటరీ ద్వారా బార్ కేటాయింపు ప్రక్రియను నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. జానయ్య, ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) కౌన్సిలర్ కిన్నెర కృష్ణ కుమారుడు రాఘవ మృతి ..

- కన్నీరు మిగిల్చిన తనయుడి మరణం..
- తండ్రికి ఇష్టమైన బట్టలు కొనిచ్చి...
- క్షణాల్లోనే కానరాని లోకాలకు



ఖమ్మం/ వైరా అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు ప్రయోజకుడై తమకు అండగా నిలుస్తాడని ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ తల్లిదండ్రులకు తీరని శోకం మిగిలింది. రెక్కల కష్టంతో పెంచిన బిడ్డ భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్న ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. తండ్రికి ఇష్టమైన బట్టలు కొనిచ్చి ఇంట్లోకి వెళ్లిన కొద్దిసేపటికే ఆ కుమారుడు విగతజీవిగా మారడం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలో ముంచింది. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు గండగలపాడుకు చెందిన సీపీఐ(ఎం) కౌన్సిలర్ కిన్నెర కృష్ణ కుమారుడు కిన్నెర రాఘవ (19) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రాఘవ రెండు రోజుల క్రితమే స్వగ్రామమైన గండగలపాడుకు వచ్చాడు. శుక్రవారం ఉదయం తన తండ్రికి ఇష్టమైన బట్టలు కొనిచ్చి ఇంట్లోకి వెళ్లిన కొద్దిసేపటికే ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే వైరాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని, అప్పటికే రాఘవ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కళ్లముందే తిరుగుతూ కబుర్లు చెప్పిన కొడుకు ఇక లేడనే నిజాన్ని ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. కుమారుడి మరణవార్తతో తండ్రి కిన్నెర కృష్ణ, తల్లి విజయల రోదనలు మిన్నంటాయి. ఉన్నత చదువులు చదువుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటాడని ఆశించిన కుమారుడు 19 ఏళ్లకే తనువు చాలించడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. బిడ్డతో కలిసి చూడాలనుకున్న భవిష్యత్తు కలలన్నీ ఒక్కసారిగా చెదిరిపోవడంతో ఆ తల్లిదండ్రుల ఆవేదన పలువురిని కలచివేసింది. ఈ విషాద ఘటనతో గండగలపాడులో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, బొంతు రాంబాబు, వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్ కృష్ణ నివాసానికి చేరుకుని కిన్నెర రాఘవ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించార్ను కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సబ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, ముళ్ళపాటి సీతారాములు టిడిపి వైరా డివిజన్ నాయకులు చెరుకురి చలపతిరావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కౌన్సిలర్లు చింతనిప్పు సులోచన, కట్టా స్వరూపరాణి, ఫనితి సైదులు మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, టిడిపి మండల నాయకులు కిలారు సురేందర్, బొల్లెపల్లి శ్రీనివాసరావు, మందడపు మధుసూదన్ రావు, సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, వైరా పట్టణ నాయకులు చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, కొంగర సుధాకర్, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి భత్తిరన్న, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, బొంతు సమత, సంక్రాంతి నరసయ్య, కామినేని రవి, గమ్మా నరసింహారావు, ఇమ్మడి సుధీర్, అనుమోలు రామారావు, షేక్ నాగల్ పాషా, సంక్రాంతి పురుషోత్తం, కంసాని మల్లికాంబ, మాడపాటి మల్లికార్జునరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు నివాళులు అర్పించార్ను

## నూతనకల్లులో వైభవంగా అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట..

- హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి,
- ఘన స్వాగతం పలికిన..
- జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు
- అడపా అనిల్ చౌదరి
- పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
తల్లాడ:మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టా మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే) డాక్టర్ మట్టా రాగమయి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల శరణుఘోషతో నూతనకల్లు గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో యువత ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి తన స్వాగతం పలికారు. ముఖ్య అతిథులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయాన్ని ప్రతిష్టించడం శుభపరిణామమని, స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, ప్రశాంతతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనిల్ చౌదరి వెంట యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, మహిళలు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.

## విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత



పెద్దపల్లి ఓదెల అక్టోబర్ 16 అక్షరం న్యూస్
ఓదెలవిద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఓదెల గ్రామానికి చెందిన వంగ రాజమల్లు కుటుంబానికి విద్యుత్ ప్రమాద బీమా కింద రూ.5 లక్షల పరిహారం శుక్రవారం అందజేసిన. ప్రభుత్వ విప్ విజయ రమణారావు, విద్యుత్ శాఖ ఏడీ రవీందర్ బాధిత కుటుంబ సభ్యులైన రాజమల్లు భార్య వంగ రాజకుమారి, కుమారుడు అనిల్‌కు రూ.5 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఓదెల గ్రామానికి చెందిన వంగ రాజమల్లు 2023లో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు విద్యుత్ ప్రమాద బీమా కింద పరిహారం మంజూరైంది. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును జీలకుంట గ్రామానికి అభివృద్ధి పనులకు ప్రారంభించడానికి వచ్చిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు మరియు విద్యుత్ ఏడి రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. విద్యుత్ ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు పరిహారం అందించడం ద్వారా వారికి ఆర్థికంగా కొంత ఊరట లభిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## భవానిమాత, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే : భూపాల్ రెడ్డి.



సంగారెడ్డి జిల్లా / నారాయణఖేడ్ / అక్టోబర్ 16 / అక్షరం న్యూస్ :నారాయణఖేడ్ మండలం అబ్బెంద పీర్ల తండాలో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్ర తిష్ఠాపన కార్యక్రమాన్ని తండా ప్రజలు భక్తిశ్రద్ధలతో, అం గరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తం డా ప్రజల ఆహ్వానం మేరకు నారాయణఖేడ్ మాజీ శాస నసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో భవాని మాత, సేవాలాల్ మ హారాజ్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం తో అబ్బెంద పీర్ల తండాలో ఆధ్యాత్మిక వాతావరణం నె లకొంది. తండా ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భవాని మాత, సేవాలాల్ మహారాజ్‌లను దర్శించుకుని పూజలుచేశారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నా యకులు, ప్రజలు పరస్పరం శు భాకాంక్షలు తెలియజేసు కున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిరణ్,మాజీ సర్పం చులు సంగప్ప, సుదర్శన్,రాజునాయక్,ఉపసర్పంచ్ పు డ్లిక్,నవీన్,రవీందర్,దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిసారి హంస వాహన సేవ...



సూర్యాపేట /నేరేడుచర్ల, అక్టోబర్ 16: అక్షరం న్యూస్

దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నేరేడుచర్లలోని శ్రీ విజయ దుర్గాదేవి ఆలయం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన హంస వాహన సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సాగర్ కాలువలో ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, భక్తుల జై భవాని నినాదాల మధ్య సేవను నిర్వహించారు. కాలువకు ఇరువైపులా మహిళలు, భక్తులు, భవాని మాలధారులు పూలు జల్లుతూ మంగళహారతులతో అమ్మవారికి ఘనస్వాగతం పలికారు. నేరేడుచర్లలో తొలిసారిగా నిర్వహించిన ఈ హంస వాహన సేవను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్ సరఫరాపై క్షేత్రస్థాయిలో సీఎండీ పర్యవేక్షణ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)

ఖమ్మం సర్కిల్ పరిధిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం 220/132/33 కేవీ పెద్దగోపతి సబ్‌స్టేషన్‌ను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సబ్‌స్టేషన్ పనితీరు, విద్యుత్ సరఫరా స్థితిగతులను పరిశీలించి, ప్రస్తుత డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సాంకేతిక సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఖమ్మం ఎస్ ఈ శ్రీనివాస చారి, డీఈ ఆపరేషన్స్ వైరా,ఏఈ/ఆపరేషన్స్/పెద్దగోపతి, టీజీ ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాసంగిలో వరి సాగు చేయవద్దు..

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి ....

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఖమ్మం జిల్లాలో ప్రాథమిక అంచనాల
- ప్రకారం 17 మండలాల్లో కరువు ప్రభావం..
- యాసంగిలో సాగునీటి విడుదల ఉండదు.. త్రాగునీరు, పశువుల అవసరాలకే ప్రాధాన్యం.
- పశుగ్రాసం కొరత నివారణకు ముందస్తు
- ప్రణాళిక.. 15 రోజుల్లో గడ్డి విత్తనాల పంపిణీ..
- ఎస్ఐఆర్ 2026లో అర్హులైన ప్రతి
- ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తాం..
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి గడువు..
- ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులు, ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలో నెలకొన్న ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా, చిరు ధాన్యాలు, పప్పుధాన్యాలు, తదితర ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీరు, పశువుల అవసరాలకు వినియోగించాల్సి ఉన్నందున యాసంగిలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల నుంచి సాగునీటి విడుదల ఉండదని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఎల్‌నినో ప్రభావం, ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ముందస్తుగానే రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించామని తెలిపారు. జిల్లాలో 17 మండలాల్లో సాధారణం కంటే 20 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 17 మండలాల్లో కరువు పరిస్థితులు ఉండవచ్చని గుర్తించామని, వీటిలో 10 మండలాల్లో తీవ్ర కరువు, ఏడు మండలాల్లో సాధారణ కరువు పరిస్థితులు ఉన్నట్లు వివరించారు. గత వర్షాకాలంలో భూగర్భ జలమట్టం సుమారు 2.5 మీటర్ల లోతులో ఉండగా, ప్రస్తుతం 3.56 మీటర్ల లోతుకు పడిపోయిందని తెలిపారు. కామేపల్లి, ఎర్రుపాలెం, సత్తుపల్లి, ఏన్కూరు మండలాల్లో భూగర్భ జలాలు 5 నుంచి 10 మీటర్ల లోతుకు పడిపోయాయని పేర్కొన్నారు. ఇటీవల తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల వల్ల కొంత మేర భూగర్భ జలాలు పెరిగినప్పటికీ, రాబోయే 15 రోజుల్లో జల మట్టాలు మరింత తగ్గే అవకాశం ఉందని తెలిపారు. గత వానాకాలంతో పోలిస్తే అధికారుల అవగాహన కార్యక్రమాల ఫలితంగా జిల్లాలో వరి సాగు విస్తీర్ణం సుమారు 90 వేల ఎకరాలు తగ్గి, ఇతర పంటలు వేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. బోరుబావులపై ఆధారపడి వరి సాగు చేసిన రైతులు కూడా ప్రస్తుతం నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. రాబోయే వర్షాకాలం వరకు తగిన వర్షాలు కురిసే అవకాశాలు పరిమితంగా ఉన్నందున రైతులు యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. కరువు పరిస్థితుల్లో గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద అవసరమైన పనులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. గత కరోనా కాలంలో కల్పించిన ఉపాధి కంటే ఎక్కువ పనులను ప్రస్తుతం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రైతులు, కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వీబీ-జీ రామ్‌జీ పథకం క్రింద భూగర్భ జలాల పెంపునకు ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, సామూహిక నీటి సంరక్షణ నిర్మాణాలు, వర్షపు నీటి సంరక్షణ గుంతలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి కాలువల్లో అడ్డంకులు, చెత్త, పిచ్చి మొక్కలను తొలగించడం వంటి పనులు చేపట్టాలని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను వినియోగించుకునే అవకాశం ఉన్నందున సత్తుపల్లి, వైరా ప్రాంతాల్లో సాధ్యమైనంత మేరకు చెరువులను నింపినట్లు కలెక్టర్ తెలిపారు. తుఫాను కారణంగా పాలేరు రిజర్వాయర్ లోకి వచ్చిన అదనపు నీటిని భక్త రామదాసు ఎత్తిపోతల పథకం సహా ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా వినియోగించుకుని చెరువులను నింపినట్లు వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రజల త్రాగునీటి అవసరాలకు, పశువుల నీటి అవసరాలకు ప్రాధాన్యంగా వినియోగించాల్సి ఉంటుందని చెప్పారు. యాసంగి పంటలకు ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల నుంచి సాగునీటి విడుదల ఉండదని స్పష్టం చేశారు. రైతులు ఈ విషయాన్ని గుర్తించి అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. వైరాలో అందుబాటులో ఉన్న నీరు సుమారు 149 రోజులు, పాలేరులో నీరు సుమారు 99 రోజుల పాటు త్రాగునీరు అందించవచ్చని తెలిపారు. వచ్చే ఆగస్టు వరకు త్రాగునీటి సరఫరా కొనసాగించేందుకు పాలేరు రిజర్వాయర్‌ను మరో రెండు నుంచి మూడు విడతల్లో నింపాల్సి ఉంటుందని చెప్పారు. నాగార్జునసాగర్ నుంచి త్రాగునీటి అవసరాల కోసం నీటి కేటాయింపులు కోరుతూ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రజలు నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని, నీటి వృథా, విద్యుత్ వృథాను అరికట్టాలని సూచించారు. ఖరీఫ్ పంటలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా ప్రయత్నిస్తుందని, పోలీస్, నీటిపారుదల, వ్యవసాయ శాఖల సమన్వయంతో అందుబాటులో ఉన్న నీటిని అవసరమైన ప్రాంతాలకు చేరేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని సుమారు ఐదు లక్షల పశువులకు అవసరమైన నీరు, పశుగ్రాసం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే ఆగస్టు వరకు అవసరమైన పశుగ్రాసం సుమారు 7.5 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ప్రస్తుతం జిల్లాలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉందని చెప్పారు. 12 మండలాల్లో పశుగ్రాసం కొరత ఉండగా, ఏడు మండలాల్లో తీవ్ర కొరత ఉన్నట్లు తెలిపారు. పశుగ్రాసం కొరత మరో ఐదు నెలల తర్వాత తీవ్రంగా ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లోటు ఉన్న మండలాల్లో పాడి రైతులను గుర్తించి పశుగ్రాస విత్తనాలు అందిస్తామని, విత్తనాలు నాటిన రెండు నెలల్లో పశుగ్రాసం అందుబాటులోకి వచ్చేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. రాబోయే 15 రోజుల్లో రైతులకు గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తామని వెల్లడించారు. నీటి కొరత పరిస్థితుల్లో అక్రమంగా నీటిని వినియోగించడాన్ని సహించబోమని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీలు, బహిరంగ కనెక్షన్ల ద్వారా నీటి వృథాను అరికడతామని చెప్పారు. ఖాళీ ప్లాట్లకు ఇచ్చిన మిషన్ భగీరథ కనెక్షన్లను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కనెక్షన్లపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే గత నెలలో విద్యుత్ డిమాండ్ సుమారు 60 శాతం, ఈ నెలలో సుమారు 80 శాతం పెరిగిందని తెలిపారు. వ్యవసాయ సంబంధిత ఫీడర్ల నుంచి విద్యుత్ డిమాండ్ అధికంగా వస్తోందని, అందుబాటులో ఉన్న వనరులతో సాధ్యమైనంత మేరకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులపై వాస్తవ పరిస్థితులను వివరించి ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. రుణాల రీషెడ్యూల్ అంశం విధానపరమైన నిర్ణయమని, దీనిపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఎస్ఐఆర్ 2026పై కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో గుర్తించిన అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు సంబంధించి మొత్తం 1,74,519 నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. వీటిలో 1,322 నోటీసుల పంపిణీ పెండింగ్‌లో ఉందని, ఆన్‌లైన్‌లో వివరాలు సమర్పించినప్పటికీ నోటీసులు అందని వారికి కూడా నోటీసులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు సుమారు 1.60 లక్షల మంది ఓటర్లకు నిబంధనల ప్రకారం విచారణ ప్రక్రియ నిర్వహించామని, వారిలో 1,44,206 మందిని తుది ఓటరు జాబితాలో చేర్చేందుకు అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. మిగిలిన విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, నవంబర్ నాటికి ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ తుది ఓటరు జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు 30,727 మంది పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తులు సమర్పించారని కలెక్టర్ తెలిపారు. గత 2024 ఎన్నికల్లో మొత్తం 83,879 మంది ఓటర్లు నమోదయ్యారని, ఈసారి కనీసం రెండు లక్షల మంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకున్నవారు కూడా ప్రస్తుత ప్రక్రియలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. పట్టభద్రులు నవంబర్ 6లోగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు డిగ్రీ సర్టిఫికెట్ జతచేయాలని, సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో లేదా బూత్ స్థాయి అధికారుల వద్ద దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10, 2026 వరకు అభ్యంతరాలు స్వీకరించే సమయం ఉంటుందని తెలిపారు. నకిలీ ధ్రువపత్రాలకు సంబంధించి ఎవరైనా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. రైతులకు వీలైనంత సహకారం అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేసే నీరు అవసరమైన రైతులకు చేరేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. యాసంగి పంటలకు సాగునీటి విడుదల ఉండదని, అధిక నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయవద్దని రైతులకు సూచించారు. నీటి పంపిణీ సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరఫున జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన వివిధ ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అడబిడ్డల అత్మీయబంధం పండుగ బతుకమ్మ...

**విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి**

**విద్యుత్ శాఖ కార్యాలయంలో ఘనంగా వేపకాయల బతుకమ్మ వేడుకలు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)

తెలంగాణ ఆడబిడ్డల జీవనంతో ముడిపడిన ఆత్మీయ బంధం, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ వేడుకలను మహిళా అధికారులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎస్ఈ శ్రీనివాసా చారి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ఉద్యోగులు రంగురంగుల వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మలను అందంగా పేర్చి, గౌరమ్మకు పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కొబ్బరికాయ, ప్రసాదాలు సమర్పించి, గౌరమ్మ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆటపాటలతో సందడి చేశారు. పూల సోయగాలు, బతుకమ్మ పాటలు, మహిళల కోలాటాలతో విద్యుత్ శాఖ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభ ను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి బింబించే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న బతుకమ్మ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యుత్ శాఖలోని వివిధ స్థాయిల మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించి, ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాల్లో ఎస్ఏఓ జి. శ్రీధర్, డిఇ టెక్నికల్ కిరణ్ కుమార్, డిఈ ఎంఆర్ టీ ఒ కన్స్ట్రక్షన్ కిరణ్ చక్రవర్తి, డిఈ డీపీఈ వెంకటేశ్వర్లు, ఏవో రెవెన్యూ శ్రీధర్, వివిధ కార్మిక సంఘాల ముఖ్య నాయకులు, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులు సత్వరమే మంజూరు చేయాలి..

- టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- జిల్లా కలెక్టర్ కు టి జె ఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు
రెండవ విడతలో విడుదల కావలసిన అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డిమాండ్ చేశారు. ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను టి జే ఎఫ్ జర్నలిస్టుల బృందం శుక్రవారం కలిసి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న పెద్ద పత్రికలు, మీడియం, చిన్న పత్రికలు, అదేవిధంగా కేబుల్ చానల్స్, డెస్క్ జర్నలిస్టులకు మంజూరు కావాల్సిన అక్రిడేషన్ కార్డులను సకాలంలో ఇవ్వకుండా ఐ అండ్ పి ఆర్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అక్రిడేషన్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసిన కూడా ఇంతవరకు కార్డులు ఇవ్వకుండా జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాదాపు జిల్లాలో 290 కి పైగా అక్రిడేషన్ కార్డులు ఇంకా మంజూరు కావాల్సి ఉందని, అనేక ఆటంకాలు సృష్టిస్తూ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ.. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని అక్కడే ఉన్న డిపిఆర్ఓ గౌస్ పాషా ను ఆదేశించారు. కాలయాపన చేయకుండా సకాలంలో అక్రిడేషన్లు ఇవ్వాలని, కేబుల్, డెస్క్ జర్నలిస్టులకు, అదేవిధంగా బిగ్ పేపర్లకు, మీడియం, స్మాల్ పేపర్లలో ఇంకా పెండింగ్ లో ఉన్న వారందరికీ తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందటి వెంకటరమణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఫోటోగ్రాఫర్ రాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, ప్రభాకర్ రెడ్డి, పులి శ్రీను,జీవన్ రెడ్డి, రేపాక యాదగిరి, నగర కమిటీ అధ్యక్షులు కార్య దర్శులు యలమందుల జగదీష్, కరీష అశోక్, జిల్లా నాయకులు మోహన్, కె.వి, సాయి, కళ్యాణ్, నాగరాజు, తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ , ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, నరేష్ ,మహిళ ప్రతినిధులు రోజా, మాధవి, కిరణ్మయి, రవి, పెంటి వెంకటేశ్వర్లు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



## పంజాబీ దాబాను ప్రారంభించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ



ఖమ్మం/వైరా అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంజాబీ దాబాను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి రమేష్, బెజవాడ నాగేశ్వరరావు పువ్వాళ్ల రాము, తోటకూర శ్రీకాంత్, గొల్లపూడి వెంకటయ్య ఉయ్యూరు రామకృష్ణ దాబా నిర్వాహకులు మరియు సోమవారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

జఫర్ గడ్,అక్టోబర్16, అక్షరంన్యూస్: జఫర్ గడ్ లోని లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచందర్ శుక్రవారం స్ట్రీట్ వండర్స్, కూరగాయలు,చేపలు, నిత్యము అమ్ముకుంటున్న వారికి ఎండను నివారించడానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా జఫర్గడ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వినయ్ కుమార్ ని క్లబ్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు డైరెక్టర్ కూరపాటి రాజు,జిఎల్టి కోఆర్డినేటర్ రోడ్ల రాజు, మార్కెటింగ్ కోఆర్డినేటర్ బోనగిరి శ్రవణ్ కుమార్, డైరెక్టర్ బజ్జూరు సంతోష్ కుమార్,జిఈటి కోఆర్డినేటర్ ఏదలాపురం మదన్మోహన్,సెక్రటరీ దాంశెట్టి సోమేశ్వర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు బంగారు పతకాలతో సత్తా చాటిన వేములకొండ చరణ్ గౌడ్

- హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి
- జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు అర్హత




ఖమ్మం/ వైరా అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15న ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి 20వ జాతీయ అంతర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో వేములకొండ చరణ్ గౌడ్ ప్రతిభ కనబరిచాడు. పెంటాథ్లాన్, 80 మీటర్ల హర్డిల్స్ పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించాడు. ఈ విజయంతో జాతీయస్థాయి (నేషనల్ ) జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు.వికారాబాద్ జిల్లా సదాశివపేటలోని వోక్సల్ యూనివర్సిటీ ప్రాంగణంలో నవంబర్ 14 నుంచి 16 వరకు జరగనున్న జాతీయస్థాయి(నేషనల్) జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో చరణ్ గౌడ్ పాల్గొననున్నాడు.ప్రస్తుతం చరణ్ గౌడ్ ఖమ్మంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అకాడమీలో, సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ సీనియర్ అథ్లెటిక్స్ కోచ్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నాడు. ఖమ్మంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడుజిల్లాస్థాయి పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకుఅర్హత పొందిన చరణ్ గౌడ్ను కోచ్ మహమ్మద్ గౌస్, కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## కిన్నెర రాఘవ్ కి ఘన నివాళులర్పించినపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల



ఖమ్మం/ వైరా అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డు గండగలపాడు కౌన్సిలర్ కిన్నెర కృష్ణా కుమారుడు కిన్నెర రాఘవ్ (19) ఈరోజు ఉదయం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ , వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్ ,చెరుకూరి కిరణ్ అక్కడికి వెళ్లి కిన్నెర రాఘవ్ భౌతికగాయ వద్ద నివాళులర్పించారు. అనంతరం కౌన్సిలర్ కిన్నెర కృష్ణా ను పరామర్శించి ఓదార్చారు.

## తుమ్మలపల్లి వెంకటేశ్వరావును పరామర్శించిన మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు,



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరావును తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన శుక్రవారం స్వగృహానికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారెళ్ళ దేవేంద్రరావు, వార్డు మెంబర్ సూదా హనుమంతరావు, కొత్తపల్లి దానయ్య ఉన్నారు.

## సాయిబాబా మందిరం లో లలిత శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం ..



ఖమ్మం/ వైరా అక్టోబర్ 16( అక్షరం న్యూస్)
వైరా లోని శ్రీ కోదండ రామాలయం సాయి బాబా మందిరం లో శ్రీదేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వారం రోజులుగా శ్రీ సాయి వాసవి మహిళా భజన బృందం వికాస తరంగణి భక్తులచే రామాలయంలో బాబా మందిరం లో లలిత మరియు విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్నారు.అనంతరం మహిళా బృందం చే రామాలయంలోసాయి బాబా అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆటపాట నిర్వహిస్తున్నరు ప్రతిరోజు ఉత్తమ బతుకమ్మలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు నూ శరన్నవరాత్రి కమిటీ అందిస్తోంది

## ఆడపడుచులు అగమనం ..

- వైభవంగా సాగుతున్న బతుకమ్మ సంబరాలు ..
- సొంత ఊర్లకు వచ్చి సందడిలో పాల్గొంటున్న ఆడబిడ్డలు ..



ఖమ్మం/ వైరా అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
తెలంగాణ సాంస్కృతిక ప్రతిబింబం బతుకమ్మ పండుగ తరతరాల వారసత్వానికి ప్రతి క గా నిలిచే బతుకమ్మ సంబరాలు ఆడబిడ్డలు యువతులు రాకతో సందడిగా మారాయి ఏడాదంతా ఎదురుచూసే దసరా పండుగ రాగానే ఎక్కడికక్కడ ఉంటున్న ఆడబిడ్డలు యువత మహిళలు సొంత ఊర్లకు వచ్చారు చుట్టుపక్కల అమ్మలక్కలంతా కలిసి నిత్యం తీరక్క పూలతో బతుకమ్మను పేర్చి సాయంత్రం వేళ ఆడి పాడుతున్నారు. సంబరంగా బతకమ్మ పూల పండగను జరుపుకుంటున్నారు విద్య ఉద్యోగం వృత్తిరీత్యా దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు వివాహం జరిగి మెట్టినింటికి వెళ్లిన మహిళలు పుట్టింటికి చేరుకొని ఈ తొమ్మిది రోజులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు బతుకమ్మ పేర్చటంలో పోటీ పడుతూ మిగతా వారి కంటే భిన్నంగా ఉండేలా ఆకర్షంగా తీర్చిదిద్దుతున్నారు ఈ సందర్భంగా కొంత మంది మహిళలు మాట్లాడుతూ బతుకమ్మ పండుగను సొంత ఊరికివచ్చిజరుపుకుంటున్నామని కుటుంబ సభ్యుల తో స్నేహితులతోఈ పండుగకు కరుసుకుంటున్నామని వారు తెలిపారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శుక్రవారం నాడు వేపకాయ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. దద్దోజనం పాయసం తయారుచేసి గౌరమ్మకు సమర్పించారు.

## వైరా లో ఘనంగా అక్షరభ్యాసాలు



ఖమ్మం/వైరా అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
వైరా లోని కోదండ రామాలయం సాయి బాబా మంది రం శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో గురువారం శుద్ధ షష్టి రోజున ది సరస్వతి దేవి అవతారం రోజు నఅక్షరాభ్యాసం నిర్వహించారుశరన్నవరాత్రి మహోత్సవాల్లో ఈ రోజున శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దుర్గాదేవి దర్శనమిచ్చారు.ఈ శరన్నవరాత్రులు మూలా నక్షత్రానికి అధిక ప్రాముఖ్యం ఉంది మూలా నక్షత్రం అమ్మవారి జన్మ నక్షత్రం దుర్గాదేవి చదువుల తల్లి సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన రోజు ఇది బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతి దేవిని పురాణాలు వర్ణించాయి ఆసనంగా శ్వేతపద్మాన్ని అధిష్టించి వీణ దండ కమండలాలు అక్షమా ల గురించి అభయ ముద్ర తో భక్తులకు అజ్ఞాన తిమిరాలను ఆమె దూరం చేస్తుందని విశ్వాసం నవరాత్రుల్లో మూలా నక్షత్రం నుంచి విజయదశ వరకు విశేష పుణ్యం దినాలుగా భక్తులు పరిగణించి అమ్మను ఆరాధిస్తారు మహంకాళి మహాలక్ష్మి మహా సరస్వతిగా త్రిశక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవి తన అంశంలోని నిజస్వరూపాన్ని సాక్షాత్తరింప చేయడమే ఈరోజు చేసే అలంకార ప్రత్యేకత అని అర్చకులు వివరించారు ఆమెని కొలిస్తే విద్యార్థులకు చదువు బాగా వస్తుందని జ్ఞాన జ్యోతులను ఆమె ప్రసాదిస్తుందని వాక్శుద్ధిని మంచి బుద్ధుని ఇస్తుందని నమ్మిక.ఈరోజు నైవేద్యంగా అమ్మవారికి దద్దోజనం పాయసం చేసి భక్తులకు అందించారు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాసరావు లగడపాటి కృష్ణమోహన్ మిట్టపల్లి వెంకటరమణ రాయపూడి నారాయణరావు పాల్గొన్నారు.

## దేవభక్తిని అర్జున్ రావు కి నివాళులర్పించిన... పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్,

ఖమ్మం/ వైరా అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)
వైరా మండలం విప్పలమడక గ్రామంలో గరికపాడు సొసైటీ డైరెక్టర్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు వైరా మండలం విప్పలమడక గ్రామంలో గరికపాడు సొసైటీ డైరెక్టర్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవభక్తిని అర్జున్ రావు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ మేడ హెమియా చక్రపాణి, పారుపల్లి కృష్ణారావు, మేడాప్రసాద్ ,మేడ సంపత్, చెరుకూరి కిరణ్ తదితరులు అక్కడికి వెళ్లి అర్జున్ రావు భౌతిక ఖాయం వద్ద పూలమాల ఏసి నివాళులర్పించారు. అనంతరం అర్జున్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారుఅనారోగ్యంతో మరణించిన విషయం



తెలుసుకున్న పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ మేడ హెమియా చక్రపాణి, పారుపల్లి కృష్ణారావు, మేడాప్రసాద్ ,మేడ సంపత్, చెరుకూరి కిరణ్ తదితరులు అక్కడికి వెళ్లి అర్జున్ రావు భౌతిక ఖాయం వద్ద పూలమాల ఏసి నివాళులర్పించారు. అనంతరం అర్జున్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## దేవ భక్తిని అర్జున్ రావు కు నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాదు



ఖమ్మం/ వైరా అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)

విప్పలమడక గ్రామ శాఖ అధ్యక్షులు దేవభక్తిని అర్జునరావు పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్ర మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్ విప్పలమడక గ్రామ శాఖ అధ్యక్షులు, గరికపాడు సొసైటీ డైరెక్టర్ దేవభక్తిని అర్జునరావు పార్థివదేహానికి వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్జునరావు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని వారు ఆకాంక్షించారు.

## పట్టభద్రులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి ..

- తల్లాడ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి సూచన ..



ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)

పట్టబద్రులందరూ తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తల్లాడ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా డిగ్రీ పట్టా పొందిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లులందరూ ఓటు హక్కు చేసుకోవాలని వెల్లడించారు.

## నూతనకల్లులో వైభవంగా అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట..

- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి, శాసనసభ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి..
- పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)

తల్లాడ:మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టా మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే) డాక్టర్ మట్టా రాగమయి, తెలంగాణ శాసనసభ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల శరణుఘోషతో నూతనకల్లు గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయాన్ని ప్రతిష్టించడం శుభపరిణామమని, స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, ప్రశాంతతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి,సర్పంచులు తెల్లపుట్ట శ్రీదేవి, భూక్యా కాళోజీ,ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, మహిళలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు...

## తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు..

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు
- బతుకమ్మ పండుగ ప్రతీక
- సర్పంచ్ పెరిక నాగేశ్వరావు

ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 16 (అక్షరం న్యూస్)

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు ఆధ్వర్యంలో గ్రామంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో ఉత్సాహంగా సంబురాలు జరుపుకున్నారు. మహిళల సందడి, బతుకమ్మ పాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరావు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా ఒకచోట చేరి ఆనందంగా పండుగను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకత అని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతిని ప్రేమించి, పర్యావరణాన్ని పరిరక్షించాలనే గొప్ప సందేశాన్ని అందిస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వాటి గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. తల్లాడ గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబురాలను ఆనందోత్సాహాల మధ్య జరుపు కోవడం సంతోష కరమన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తల్లాడ గ్రామం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధితో విలసిల్లాలని సర్పంచ్ పెరిక నాగేశ్వరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో డి ఎల్ పి వో విజయ లక్ష్మి, తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి,ఎంపీడీఓ అంబటి శ్రీధర్ రాజు, ఎంపీవో శ్రీహరి క్రిష్ణ,ఎంపీడీఓ ఆఫీస్ సుపరిడెంట్ వాణి, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మ రెడ్డి, వార్డు మెంబెర్ శీలం నాగమణి, అమర్లపూడి సీతారాములు, గ్రామ పంచాయతీ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.




## జీవకోటికి నీరే ప్రాణాధారం

- నీటిని ఆదా చేయండి.
- ఆహర వ్యర్థాన్ని నివారించండి.
- ప్లాస్టిక్ ను తిరస్కరించండి.
- వాతావరణ సంరక్షణ మనందరి బాధ్యత.
- షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు.



భద్రాద్రి కొత్తగూడెం / చుంచుపల్లి / అక్టోబర్ 16 / అక్షరం న్యూస్ –:

నీరు జీవకోటికి దేవుడిచ్చిన గొప్ప వరమని, దానిన పరిరక్షణ ద్వారా సాటి మానవులకు లాభం చేకూర్చే ప్రయత్నం చేయడమే అసలైన పుణ్య కార్యం అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ లోని "మస్జిద్ ఏ ఖుభా" ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎల్ నీనో కారణంగా దేశంలోని పలు ప్రాంతాలు తక్కువ వర్షపాతం కారణంగా నీటి కొరతను ఎదుర్కొంటున్న తరుణంలో, నీటిని విచక్షణారహితంగా వాడటం తీవ్ర ఆందోళన కలిగించే విషయంగా మారిందని., ఇళ్లలో, బహిరంగ ప్రదేశాలలో మరియు మత సంస్థలలో నీటిని వృధాపోకుండా చూడడం కూడా ఒక పుణ్య కార్యామే అని అన్నారు.పదిహేను వందల సంవత్సరాల క్రితమే ప్రవక్త ముహమ్మద్ ( స)"పారే సెలయేరు చెంతనే ఉన్న నీటిని వృధా చేయరాదని, వాటిలో మలమూత్ర విసర్జన చేయరాదని అంటే కలుషీతం చేయరాదు" అని హెచ్చరించారు."అవసరం లేకుండా చెట్లను నరకడమే కాదు, వాటి ఆకులు తేంచడం కూడా పాపమని, పరలోకం లో జవాబు చెప్పుకోవలసి ఉంటుంది" అని హెచ్చరించి వాతావరణం పరిరక్షణకు కృషి చేశారు.ప్లాస్టిక్ వినియోగం, అతిగా వాహన వినియోగం ద్వారా గాలి, భూమి, నీటి కాలుష్యము పెంచడం వల్ల సాటి మానవుల ఆరోగ్యం దెబ్బతినేలా చేయడం కూడా పాపమే అన్నారు.నమాజ్, రోజా, హజ్ లాంటి మతపరమైన బాధ్యత కేవలం వ్యక్తిగత ఆరాధనకే పరిమితం కాదని, అందులో సహజ వనరుల పరిరక్షణ, బాధ్యతాయుతమైన వినియోగం మరియు ఇతరుల సంక్షేమం పట్ల శ్రద్ధ కూడా ఉంటాయని గుర్తు చేశారు.మనకు ప్రాణవాయువును ఇచ్చే ఒక చెట్టు నాటితే దానివల్ల మానవులు, పశువులు, పక్షులు ఎవరేవరి ప్రయోజనం కలుగుతుందో అన్నేసి పుణ్యాలు మీ ఖాతాలో వ్రాయబడతాయని తెలిపి చెట్లను నాటడం కూడా ఆరాధనే అని చాటి చెప్పిన ప్రవక్త ముహమ్మద్( స )బాటలో నడుస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు.నీటిని వృధా చేయకుండా, వాడిన నీటిని ఇంకుడు గుంతలలో నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెంచవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ ముజ్జర్, అధ్యక్షుడు అజీజ్ ఖాన్, షబ్బీర్ , షమీం, సోను బాయ్, మదార్, రఫీ, మున్నా, షఫీ, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన కౌన్సిలర్ ఫణిందర్



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 16 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జి.రాజశేఖర్ ను. 17వ వార్డు కౌన్సిలర్ తోట ఫణిందర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఎస్సై రాజశేఖర్ ను శాలువతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని తమ వార్డులో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తమకి సహకరించాలని ఫ్రెండ్లీ పోలీసింగ్ కి సహకరిస్తూ యువత మరియు ప్రజలకి పోలీస్ శాఖ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని ఎస్సై రాజశేఖర్ తెలిపినట్లు. కౌన్సిలర్ తోట ఫణిందర్ పేర్కొన్నారు

## వంగర ఎస్సై రాజు ను సన్మానించినఎమ్మార్పీఎస్ నాయకులు



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి అక్టోబర్ 16/అక్షరం న్యూస్:–

భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం.రాజును శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, మండల అధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు కాదాసు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి దిలీప్, అధికార ప్రతినిధి మాద్దుల ప్రణయ్, రాంనగర్ గ్రామశాఖ అధ్యక్షుడు కనకం రమేష్, హనుమకొండ జిల్లా సీనియర్ నాయకులు పార్నందుల సురేష్, బొల్లంపల్లి జోసఫ్, బుగ్గ సుధీర్ పాల్గొన్నారు.

## సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలి

- భక్తిభావంతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి.
- అన్నదానం అత్యంత పవిత్రమైన కార్యం.
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 16 / అక్షరం న్యూస్ –: : సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణ పరిధిలోని గాజులరాజం బస్తీ, నెహ్రూ బస్తీ తదితర ప్రాంతాల్లో ఉత్సవ కమిటీలు ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారి మండపాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అనంతరం నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటామన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పండుగలు, ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజహితమైన సేవా భావాన్ని, పరస్పర సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పేదలకు ఆకలి తీర్చే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అత్యంత అభినందనీయమని కొనియాడారు. బస్తీలలో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో అసమానతలు తొలగి, సర్వజనుల సంక్షేమం వర్ధిల్లాలని ఆయన కోరారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు, నాయకులు గడ్డం శాంతిప్రియ, దాసరి శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, గడ్డం రాజయ్య, ప్రభాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మూలా నక్షత్రంలో సరస్వతీ దేవిగా అమ్మవారి దర్శనం

- కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో శరన్నవరాత్రి పూజలు...



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ అక్టోబర్ 16/అక్షరం న్యూస్:- భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీర భద్రస్వామి దేవస్థానంలో భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శుక్రవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారిని సరస్వతీ దేవి అలంకారంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పి. కిషన్‌రావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.ముందుగా గణపతి పూజ, శైవశుద్ధి పుణ్యాహవాచనం సర్వతోభద్ర మండల ఆవాహన నిర్వహించారు. అనంతరం చతుఃషష్టి ఉపచార పూజలను శాస్త్రోక్తంగా జరిపారు. ఆరవ రోజు ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కాత్యాయనీ మాత రూపంలోనూ భక్తులు దర్శించుకున్నారు.ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా బీజేవైఎం పర్యవేక్షకుడిగా చంద్రకాంత్ పటేల్ నియామకం



మద్నూర్ / అక్టోబర్ 16 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి): బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు గారి ఆదేశాల మేరకు, కామారెడ్డి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా (దీజేవీ) టూర్ అండ్ మానిటరింగ్ కన్వీనర్‌గా (జిల్లా వర్యవేక్షకుడిగా) చంద్రకాంత్ పటేల్ నియమితులయ్యారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు గారికి, జిల్లా పార్టీ నాయకత్వానికి, నియోజకవర్గ నాయకులకు, తన నియామకానికి సహకరించిన పార్టీ కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, యువ మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ, యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ నాయకత్వం సూచనల మేరకు పనిచేస్తూ, భారతీయ జనతా పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, యువతను పార్టీకి మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రాణం పోసే ప్రతి శ్వాసలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల త్యాగం

- టాస్క్ జిల్లా కన్వీనర్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ బాలు.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/కామారెడ్డి/ అక్టోబర్ 16/అక్షరం న్యూస్: ప్రాణం పోసే ప్రతి శ్వాసలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల త్యాగం ఉందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట బా ధ్యుడు,టాస్క్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బాలు అన్నారు. శు క్రవారం నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక దీ క్షకు ఆయన సంఘీభావాన్ని సంఘీభావాన్ని తెలిపి, వా రి న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ ధర్నా కార్యక్ర మంలో డాక్టర్ బాలు మాట్లాడుతూ ఈ దేశ ఆరోగ్యానికి వెన్నుముక ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులు అని వారికి శా శ్వత ఉద్యోగులతో సమానంగా అన్ని సదుపాయాలను కల్పించాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉం దని అన్నారు.పేదలకు అన్నివేళలా అండగా ఉంటూ ప్ర భుత్వ వైద్యశాలల పట్ల నమ్మకం ప్రజల్లో కలిగే విధంగా నిర్విరామంగా కృషి చేస్తున్న వీరి సేవలకు తగిన వేతనా లను సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఈ దేశ ఆరోగ్య అభివృద్ధికి కారణమైన ఈ ఉద్యోగుల పట్ల ప్ర భుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని,పోరాట బాటతోనే సమ స్యల పరిష్కారం ఉంటుందనే విషయాన్ని ఉద్యోగులు గుర్తుంచుకోవాలని అన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ





- ప్రకృతిని పూజించే విశిష్టమైన పండుగ.
- ఆడబిడ్డల ఐక్యతకు నిదర్శనం ఈ వేడుక.
- సంప్రదాయాలను భావితరాలకు అందించాలి.
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 16 / అక్షరం న్యూస్ -: : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పూలను పూజించి, ప్రకృతితో మమేకమయ్యే గొప్ప సాంస్కృతిక వారసత్వం మన ప్రాంతానికి ఉందని పేర్కొన్నారు. ఆడబిడ్డలంతా ఒక్కచోట చేరి ఆనందోత్సాహాలతో ఆడిపాడే ఈ పండుగ సమాజంలో ప్రేమానురాగాలను, ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. నేటి ఆధునిక కాలంలోనూ మన ప్రాచీన సంస్కృతి, జీవన విధానాలను కాపాడుకుంటూ భావితరాలకు సజీవంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ మహిళల భాగస్వామ్యంతోనే సమాజ పురోగతి ముడిపడి ఉందని, కార్పొరేషన్ పరిధిలోని సమస్యల పరిష్కారంలోనూ మహిళా ప్రజాప్రతినిధులు ముందుండాలని సూచించారు. అనంతరం తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ?కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిప్యూటీ మేయర్ లలిత, కమిషనర్ సుజాత, మహిళా కార్పొరేటర్లు మునిగడప పద్మ, గడ్డం శాంతి ప్రియ, సుజాత, లక్ష్మి, కీర్తి, శ్యామల, ధనలక్ష్మి, సునీత, హిమశ్రీ, పడాల ఆకాంక్ష, మెప్మా సభ్యులు, కార్పొరేషన్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ విధానాన్ని సవరించాలి.. మాలలకు న్యాయం చేయాలి!





- బాన్సువాడలో మాల సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష
- ఎస్సీ వర్గీకరణతో మాల విద్యార్థులు, నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన
- ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో రాజకీయంగా తగిన నిర్ణయం తీసుకుంటామని హెచ్చరిక

మద్నూర్ / అక్టోబర్ 16 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి) రోస్టర్ విధానంలో సవరణలు చేపట్టి మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మాల సంఘం ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణ కేంద్రంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో అమలవుతున్న రోస్టర్ విధానం వల్ల మాల సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతోందని సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మాల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యాల సంతోష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ దీక్షలో పలువురు సంఘం నాయకులు, అంబేద్కర్‌వాదులు పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

### రోస్టర్ విధానంపై మాల సంఘం అభ్యంతరం

ఈ సందర్భంగా మాల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అనంతరం అమలవుతున్న రోస్టర్ పాయింట్ల విధానం కారణంగా మాల సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల్లో అందరికీ సమాన అవకాశాలు లభించేలా రోస్టర్ విధానాన్ని సమీక్షించాలని ఆయన కోరారు.ప్రస్తుత రోస్టర్ విధానాన్ని తక్షణమే సవరించాలని, అవసరమైతే దానిని రద్దు చేసి సామాజిక న్యాయం, సమాన అవకాశాలకు ప్రాధాన్యమిచ్చే నూతన విధానాన్ని రూపొందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

### ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతోందని ఆవేదన

ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియామక ప్రక్రియల్లో మాల సామాజిక వర్గానికి తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని అయ్యాల సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన 20 నోటిఫికేషన్లలో దాదాపు 16 నోటిఫికేషన్ల ద్వారా మాల అభ్యర్థులకు ఒక్క ఉద్యోగం కూడా లభించలేదని ఆయన పేర్కొన్నారు.ఈ పరిస్థితి మాల యువతలో నిరాశను కలిగిస్తోందని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ సంవత్సరాల తరబడి కష్టపడుతున్న నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే రోస్టర్ విధానంపై ప్రభుత్వం సమగ్రంగా సమీక్ష నిర్వహించాలని సూచించారు. విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, మాల సామాజిక వర్గానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వానికి మాల సంఘం విజ్ఞప్తి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మాల సామాజిక వర్గం మద్దతును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అయ్యాల సంతోష్ కోరారు. మాలల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యంగా పరిగణించి, ఉద్యోగ నియామకాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.రోస్టర్ విధానంపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకుని, మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే ఎన్నికల్లో మాల సామాజిక వర్గానికి న్యాయం చేసే పార్టీలకు మద్దతు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని హెచ్చరించారు.

### ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు

సామాజిక న్యాయం, విద్యా అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సముచిత ప్రాతినిధ్యం సాధించేందుకు మాల సంఘం నాయకులు ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసనలు, ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు.బాన్సువాడలో నిర్వహించిన ఈ ఒకరోజు నిరాహార దీక్ష ద్వారా రోస్టర్ విధానంపై తమ అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మాల సామాజిక వర్గానికి న్యాయం చేయాలనే డిమాండ్‌ను మరోసారి బలంగా వినిపించారు.

### పలువురు సంఘం నాయకుల పాల్గొనడం

ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షుడు మల్లూరు సాయిలు, గైని ప్రవీణ్ కుమార్, మాదిగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య, బాన్సువాడ అంబేద్కర్ డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్, మాజీ ఎంపీపీ ఛైర్మన్ నర్సింలు, బాన్సువాడ మండల అధ్యక్షుడు పోతురాజు లింగం, బోగడమీద సాయిలు, మన్నే సాయిలు, శివశంకర్, మొగులజి తదితరులు పాల్గొన్నారు.

# పేద రోగులకు వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

- డాక్టర్ మారం తిరుపతి యాదవ్
- వాలంటీర్లకు వెన్నుదన్నుగా యాదవ చారిటబుల్
- కలెక్టర్ చేతుల మీదుగా వేతనాల పంపిణీ



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 16 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో గత 15 నెలలుగా నిరుపేద రోగులకు విశేష సేవలందిస్తున్న వాలంటీర్లకు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా గౌరవ వేతనాలు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడడంలో వాలంటీర్ల నిస్వార్థ కృషి వెలకట్టలేనిదని కొనియాడారు.సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న వారి అంకితభావాన్ని గుర్తించి సమాజం తరఫున వెన్నుతట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారిలో మరింత ఉత్సాహాన్ని,బాధ్యతాయుతమైన పనితీరును పెంపొందించేందుకే ఈ ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు.కేవలం వైద్య రంగానికే కాకుండా, ప్రజా సంక్షేమమే పరమావధిగా యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని విస్తృత సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి సామ తిరుపతి యాదవ్‌తో పాటు ఆసుపత్రి వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి లో ఘనంగా కుంకుమ పూజ

- భక్తులకు సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



చిగురుమామిడి/అక్టోబర్ 16, అక్షరం న్యూస్,

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవారాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వేదపండితులు గుజ్జ రాజన్న శర్మ మరియు గుజ్జ కిరణ్ శర్మ ల సమక్షంలో వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దివ్య అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి విశేష పూజలందుకున్నారు. దుర్గాదేవి విగ్రహం వద్ద కుంకుమార్చన పూజకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, భక్తిశ్రద్ధలతో మహిళలు అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు కొడకండ్ల లక్ష్మి కృష్ణమూర్తి దంపతులు మంగళ హారతి (సెట్) ను అందజేశారు. అనంతరం వారికి ఆలయం తరపున తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి అలంకారం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. పూజా కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి పాలాభిషేకం



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 16 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణంలోని స్థానిక నేతన్న చౌరస్తాలో కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం, జిల్లా పద్మశాలి యువజన సంఘం, పట్టణ యువజన సంఘం, పట్టణ పద్మశాలి సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చొప్పదండి మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యులుగా పద్మశాలి కుల బాంధవులు మహేశుని సంధ్య-మల్లేశం, దూస అనసూర్య-కైలాసపతి లను, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నం మనోహర్ ని నియమించినందుకు పద్మశాలి కులబాంధవులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ రెండు మున్సిపల్ కో ఆప్షన్ పదవులను, సింగిల్ విండో చైర్మన్ పదవిని ఎమ్మెల్యే పద్మశాలి సమాజానికి ఇవ్వడం పద్మశాలి సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. పద్మశాలి సమాజం ఐక్యతతో ముందుకు సాగుతూ సామాజికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి సాధించాలని, సమాజ సేవలో చురుకైన పాత్ర పోషించాలని, అలాగే పద్మశాలి కులానికి ఇంతటి గౌరవం అందించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణహరి, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ ఎన్నం మనోహర్, జిల్లా పద్మశాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహేశుని మల్లేశం, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అనుమల్ల సత్యనారాయణ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బూర్ల రాజేశం, పవర్ లూమ్ యజమానుల సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి తుకారాం, పవర్ లూమ్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎలిగేటి కృష్ణహరి, పట్టణ వర్తక సంఘం అధ్యక్షులు సిరిపురం ప్రేమ్ కుమార్, మాజీ కుల సంఘం అధ్యక్షులు దండె రాజయ్య, కొక్కుల ఇస్తారి, పచ్చునూరి తిరుపతి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, మాజీ వార్డ్ సభ్యులు దూస రమేష్, సంఘం నాయకులు దూస కైలాసపతి, వల్లాల నగేష్, దండె లింగయ్య, దూస రాము, కళ్యాణపు శ్రీనివాస్, ఎనగందుల మల్లేశం, సిరిపురం గంగారాం, మారంపెల్లి నాగభూషణం, మంచి కట్ల విఠల్, తవుటు కృష్ణహరి, ఎన్నం శ్రీనివాస్, జక్కని మల్లేశం, అడిగొప్పుల రాజేశం, అనుమల్ల శంకరయ్య, స్వర్గం శ్రీనివాస్, దేవసాని మల్లేశం ఎన్నం తిరుపతి, కుల బాంధవులు పాల్గొన్నారు

# పంటలు కాపాడేందుకే ఎస్సారెస్పీ నీటి విడుదల

- ప్రభుత్వాన్ని ఒప్పించి సాగునీరు అందిస్తున్నాం..
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 16 అక్షరం న్యూస్

ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటి, పంటలకు చివరి తడులు పెట్టేందుకు రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎస్సారెస్పీ నుండి సాగునీరు విడుదల చేయించినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు డి-83, డి-86 ప్రధాన కాల్వల ద్వారా సరఫరా అవుతున్న సాగునీటిని పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి ప్రధాన కాలువ వద్ద శుక్రవారం రోజున స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు ప్రభుత్వ విప్,విజయరమణ రావు కాల్వల ద్వారా నీటి సరఫరా తీరును పరిశీలించి, పంటలకు చివరి తడులు అందించాల్సిన ప్రస్తుత పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రస్తుత పరిస్థితుల్లో పంటలకు నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంప్రదించి ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదలకు అంగీకారం పొందినట్లు వివరించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ రైతుల అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చొరవ చూపిందన్నారు. రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, వారి పంటలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్ విజయరమణరావు స్పష్టం చేశారు. సాగునీటి విషయంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మరోవైపు, సాగునీటి అంశంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. రైతులకు నీరు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను గుర్తించాలని సూచించారు. రైతుల సంక్షేమం, పంటల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్లా మల్లయ్య కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్, 16వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, 17 వ వార్డ్ తోట ఫణిందర్ పిఏసిఎస్ చైర్మన్ ముత్యాల నరేష్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదింటి పెండ్లికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

- కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ చెక్కుల పంపిణి
- ఎల్‌నినో ప్రభావంతో సాగునీటి కొరత
- రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 16 అక్షరం న్యూస్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులకు నిరంతరం క్రమం తప్పకుండా కల్యాణలక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులు అందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు తెలిపారు. రైతులు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులందరూ సహకరించాలని కోరారు. పెద్దపల్లి ఆర్.కె. గార్డెన్స్‌లో పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది లబ్ధిదారులకు రూ.63,07,308 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అర్హులైన లబ్ధిదారులకు క్రమం తప్పకుండా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ సీజన్‌లో పంట పొలాలకు సాగునీరు అందించేందుకు జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేతృత్వంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి చర్యలు తీసుకున్నట్లు విజయరమణరావు తెలిపారు. రైతులు వరికి బదులుగా ఇతర పంటలను సాగు చేయాలని, వాటిని ప్రభుత్వపరంగా కొనుగోలు చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, తహసీల్దార్ రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు

- డి-83 మైనర్ 20-ఆర్ కాలువలోకి దిగి సాగునీటి ప్రవాహాన్ని పునరుద్ధరించిన ఉప్పు రాజ్‌కుమార్



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 16 అక్షరం న్యూస్

పెద్దపల్లి ప్రాంతంలోని డి-83 పరిధిలో గల మైనర్ 20-ఆర్ కాలువలో ఎగువ ఆయకట్టు రైతులు తమ పొలాలకు సాగునీరు మళ్లించుకునేందుకు కాలువ కల్వర్టును రేకులు, గడ్డి, బండరాళ్లతో మూసివేయడంతో దిగువ ఆయకట్టు రైతులకు సాగునీరు నిలిచిపోయింది. నీటి ప్రవాహానికి అడ్డుగా ఏర్పాటు చేసిన వస్తువులు కొట్టుకుపోకుండా కాలువ గేటును సగం వరకే ఎత్తడంతో దిగువ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడంతో రైతులు బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన రాజ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని ఎగువ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్వయంగా కాలువలోకి దిగి కల్వర్టుకు అడ్డుగా ఉన్న రేకులు, గడ్డి తదితర వస్తువులను తొలగించి దిగువ ఆయకట్టుకు నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఉప్పు రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఎగువ రైతు పంట బతకాలి. దిగువ రైతు పంట బతకాలని ప్రతి పొలానికి సాగునీరు అందాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రైతుల మధ్య వివాదాలు తలెత్తకుండా నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో సాగునీటిని అందించాలని కోరారు. గోదావరిలో పుష్కలంగా నీరు ఉన్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంపుల ద్వారా నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపి ఉంటే నేడు రైతులకు ఈ కష్టాలు వచ్చేవి కావని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుంటుంటే తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం జలాలను వినియోగించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. సాగునీటి నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి డి-83 పరిధిలోని మైనర్ 20-ఆర్ కాలువతో పాటు అన్ని కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గంగుల సతీష్, కుమ్మరి మల్లేశం, బొగ్గుల మోహన్, షేర్ రాజయ్య, తుమ్మల శ్రీనివాస్, బండి రాజేశం, పెరక శంకర్, శిరవేణి కనకయ్య, బట్టు అంజి, బద్దిపల్లి నర్సయ్య, బుజ్జయ్య, సొల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కొరడా!

### పెద్దవాగు కాలువ నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

### ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 16 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు చర్యలు చేపట్టారు. పెద్దవాగు కాలువ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని, ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు యజమానిపై కేసు నమోదు చేశారు.

### అనుమతులు లేకుండా ఇసుక తరలింపు

అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు కాలువ నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించడంపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

### అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

ఈ సందర్భంగా అదనపు ఎస్ఐ దేవ్ సింగ్ మాట్లాడుతూ, అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టినా, ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609